# పౌమ్మా_రేఖా ప్రసం_దిల్లం

'కృష్ణ'

**కొత్తగా** మహిళా మండలి సభ్యత్వం స్వీకరించిన శ్రీమతి సుగుణా పరబ్రహ్మం ఫెళ ఫెళ్ళాడే కొత్త స్నేహితురాళ్ళు శ్రీమతి కమ్లా విష్ణుమూర్తి, శ్రీమతి మంగ్లా పరమేశ్వర్‌లతో కలిసి పోర్టికోలోకి ప్రవేశించింది మధ్యాహ్నం రెండు గంటలప్పుడు.

ఇంటి తలుపులు వేసున్నయ్. తలుపు మీద టక టకమని చప్పుడు చేసింది సుగుణా పరబ్రహ్మం. "ఇవ్వాళ మా వారికి ఆఫ్. నిన్నటి దాకా నైట్ షిఫ్ట్ చేశారు— ఈ పదిరోజుల నిద్రా ఇవ్వాళే తీసేస్తారు." సంజాయిషీగా స్నేహితురాళ్ళతో అని నవ్వింది.

"నయంలెండి." నవ్వి అంది కమ్లా విష్ణుమూర్తి. "షిఫ్ట్‌తో ఉన్న ఉపయోగం అదే. మా వారేం చేస్తారో తెలుసా?"

మళ్ళీ తలుపుల మీద టకటక మనిపించి మర్యాదా పూర్వకమైన చిరునవ్వుతో కమ్లా విష్ణు కేసి చూసింది సుగుణా బ్రహ్మం "చెప్పండి" అన్నట్లు.

"మా వారికి వారానికి నికరంగా ఒక రోజు సెలవుదినం. ఉదయం టిఫిను చేసి వెళ్తారు. ఎప్పుడో ఒకసారి మాత్రం మళ్ళీ వచ్చి మధ్యాహ్న భోజనం చేసి వెళ్తారు. సాధారణంగా మాత్రం ఉదయం వెళ్తే ఏ రాత్రి పదకొండింటికో రావటం— పన్నెండు గానీ దాటిందా ఇహ మర్నాడుదయాన్నే రావటం."

స్వల్ప మార్పులతో చిరునవ్వుని ఆశ్చర్యంలోకి మార్చేసింది శ్రీమతి పరబ్రహ్మం. "అదేంటో! ఏం చేస్తుంటారేమిటి?"

"ఇంకేం చేస్తారూ! అడుగుతారేం?" ముఖాన పల్చటి ఆశ్చర్యం పులుముకుని అన్నది శ్రీమతి విష్ణు. "చతుర్ముఖ పారాయణం."

"నయంగిదూ— ఈ రోజుల్లో ఆ మాత్రం భక్తిభావం మగాళ్ళ కుండటం!"

"భక్తి? భక్తిభావం ఏమిటండీ??" ముఖాన ముదురురంగు ఆశ్చర్యం.

మళ్ళీ తలుపు మీద టకటక టకటకట మనిపించింది శ్రీమతి పరబ్రహ్మం. "పారాయణం అంటున్నారుగా!" తెల్లటి ఆమె ముఖం మీద లేతరంగు ప్రశ్నార్థకం ఎంతో చక్కగా నప్పింది.

"సర్లెండి. చతుర్ముఖ పారాయణమంటే తెలీదా మీకు?" ముదిరిన ఆశ్చర్యంపై లేత రంగులో చలికన పరిహాసపు అద్దకపు డిజైన్లు వేస్తూ అంది శ్రీమతి విష్ణుమూర్తి— "మీ వార్నడగండి, చెబుతారు."

ఇంతలో తటాల్న తలుపులు తెరుచుకున్నాయి. వామహస్తంలో పటకారూ, దక్షిణ హస్తంలో స్టీలు చెంచా—చారల పైజామా, శాండో బనీనులో ప్రత్యక్షమైనాడు పరబ్రహ్మం.

"ఏం చేస్తున్నారూ? నిద్రపోతున్నారేమోననుకున్నా" అని నవ్వి కనుసైగ మాత్రంతో భర్తని గృహాంతరాంతరాల్లోకి పంపించి వేసింది సుగుణ. 'రండి "లోపలికి." స్నేహితురాళ్ళిరువుర్నీ ఆహ్వానిస్తూ అంది.

"బావుందండీ, మీ ఇల్లూ." లోనికి వచ్చేక అంది శ్రీమతి విష్ణు. "చక్కగా విశాలమైన గదులూ, పెద్ద పెద్ద కిటికీలూ."

గంభీరంగా పరికిస్తూ నిల్చున్న శ్రీమతి పరమేశ్వర్ అడిగింది: "అప్పట్నుంచి మీ పిల్లలేరి?"

"ఇవ్వాళ మా పక్కింటి పిల్లలతో కలిసి పిక్నిక్ వెళ్ళారండీ" అని ఇటు తిరిగిన సుగుణకు వేషం మార్చుకొచ్చిన భర్త కన్పించేడు. పరిచయం చేసింది. "మా వారు—వీరు ఈ మధ్యనే ట్రాన్స్‌ఫరై వచ్చారని చెప్పనే—విష్ణుమూర్తి—శ్రీమతి కమ్లా విష్ణుమూర్తి—వీరేమో మంగ్ళ పరమేశ్వర్. వీరూ వచ్చి నెలరోజులైందిట."

కమ్లా! మంగ్ళా! ముందు ఆ ఉచ్చారణకి విస్తుపోయినాడు పరబ్రహ్మం. తరవాత ఆ విష్ణు, పరమేశ్వరుల ఉద్యోగ వివరాలడిగి తెలుసుకుని సెలవు తీసుకున్నాడు అవతలి గదిలోకి.

ఆ తరవాత ముగ్గురి మధ్యనా ముప్పావు గంట దాకా కొనసాగింది సంభాషణ. జార్జెట్, ఆర్గండీ, జపాన్ నైలక్స్, జర్మన్ డీలక్స్, శాటిన్ షిఫాన్ లాటిన్ తుఫాన్, చైనా సిలుకూ అమెరికా తళుకూ, ఇండియా ఉలుకూ, సూత్రమూ— గోత్రమూ— యెట్సెట్రా పద జాలంతో హాలు పెటపెట్లాడి పోయింది. రెపరెప లాడింది. మిసమిసలాడింది.

శ్రీమతి విష్ణు, పరమేశ్వర్‌లను మూల మలుపు దాకా పంపిన తరవాత భర్త ఉన్న గదిలోకి ప్రవేశించింది శ్రీమతి సుగుణ. "ఏమండీ, ఇందాక వచ్చినావిడ—"ఆ చీర చూశారుగా...ఎట్లా ఉంది?"

"ఏ చీర?" అనుమానంగా, అమాయకంగా అన్నాడు పరబ్రహ్మం. "నేనేమీ చూళ్ళేదే."

"చూళ్ళేదా? నేను పరిచయం చేసి, వాళ్ళాయన ఉద్యోగం అదీ మీ రడిగీ, అంతసే పూ మరి ఏం చేశారు?" అప్రయత్నంగానే సుగుణ భ్రుకుటి చీకిచ్చేళ్ళల్లా ముడుచుకుపోయింది.

"ఏం చూశానా?" విస్తుపోతూ అన్నాడు పరబ్రహ్మం. "ఆపణ్ణే" అనగానే చేతిలోంచి గాజు సీసా జారిన వాడిలా కంగారుగా అన్నాడు. "బబబ.. నసన... అదే...అదే...ఐ మీన్..."

"ఏమిటి యూ మీన్! ఏమిటండీ?" అనూ ఎప్పుతూ అన్నది సుగుణ. "ఆవిడ చీరే కట్టుకు రాలేదుటండీ!! అలా కంగారు పడతారేమిటి?"

"ఓహ్...హ్వాదా..." బోళా బోళా నవ్వు తెచ్చి పెట్టుకొని అన్నాడు పరబ్రహ్మం. "ఆ చీర! అదయితే బాగుంది. బాగుంది. వండర్‌ఫుల్, వండర్‌ఫుల్!"

"బావుందా! ఉత్తగా సింపుల్‌గా బావుందని తేల్చేశారు. హుఁ!" అని ఉపోద్ఘాతం ముగించింది సుగుణ. "ఇంకా ఇవాళ మహిళా మండలిలో చూడాల్సింది మీరు. ఏం రంగుల్లో ఏం చీరలో! ఎంత చక్కటి రంగులో! అబ్బ! లేలేత పూలరంగుల్లాంటి ఆ చీరల రంగుల్లో కళ్ళు తేలిపోయినాయనుకోండి. నేను వద్దు వద్దంటున్న కొద్దీ బల వంతంగా ఆ మహిళా మండలికి పంపించేరా! ఇప్పుడు చూడండి—సమస్య లెలా వచ్చి పడుతున్నయ్యో!"

"నే పంపించేనా!" వోపిక చేసుకుని మళ్ళీ విస్తుపోయినాడు పరబ్రహ్మం. "ఇంతకీ ఇప్పుడు సమస్యేంటి?"

"నిజంగా మీ కింకా తెలీలేదా—చెప్పండి?" నిజంగానే అన్నట్లు పరబ్రహ్మం తలూపిన తరవాత విసుగూ, కోపమూ, బాధా అలుముకున్న కలనేత ముఖం భర్తకు విప్పి చూపుతూ అన్నది సుగుణ— "చక్కటి చీరలు కనీసం నాలుగైనా లేనిది నే నా మహిళా మండలికి పోలేనండీ."

పరబ్రహ్మానికి గుండెలో పెద్ద చీరల బంగీ పడ్డట్టయింది. పండ్ల బింకంతో అన్నాడు— "పోనీ పోకపోతే పోలా?"

అప్పటి కంతటితో సంభాషణ ఆగిపోయింది గానీ, శబ్దశక్తి గురించి ఒక్కొక్క మాటకు ఎంతటి మహత్తరమైన శక్తి ఉంటుందో తెలుగు మేష్టారు రోజుల కొద్దీ చెప్పినా బోధపడనిది ఆ సాయంత్రానికి అనుభవైకంగా తెలియవచ్చింది. "నోరా జేబుకి తేకే" అని పూరికే పుట్టిందా అన కోవలసొచ్చింది. ఆ శబ్ద శక్తిని ఉపసంహారం చేసే ప్రయత్నంలో ఎన్నో అస్త్రాలుపయోగింఁ

చూశాడు.

''చూడూ—కళామతల్లిలో 'నట బ్రహ్మాండ' హీరోగా నటించిన తెలుగు సినిమా 'అతడి కన్న ఇతడె మిన్న' ఆడుతూంది వెళ్దామా?''

ఉఁ హుఁ— లాభం లేక పోయింది.

''పోనీ నవరస మహల్‌లో 'సౌందర్యమందాప' హీరోయిన్‌గా నటించిన సినిమా 'ధరణికి గిరి

కాయ ముక్కలూ, కాస్త కారమూ వేసి కూర చేసి, రొడ్డు పులుపు గుజ్జు చారూ, పిల్లి ముట్టిందని పారేసిన పెరుగూ—స్పెషల్ వంట తయారుచేసింది శ్రీమతి పరబ్రహ్మం. పిక్నిక్ నుంచి లేటుగా వచ్చిన పిల్లలకు ఆవకాయ కారం వేసి అన్నం పెట్టి ఆ తరవాత మాంచి గాత్రం ఉన్న మూడోవాడితో కచేరీ ఏర్పాటు చేసింది.

ఎంతో సాధన చేసిందేమో త్రుటిలో మూతిని మూడు వంకర్లు తిప్పేసింది సుగుణ. ''మీ చీరలూ వద్దూ, సారెలా వద్దు'' అంది.

అన్నది గానీ ఇంకాసేపటికి రెండోవాడి ఒంటి మీద సొగసుగా మృదంగా తాళం విన్పించింది పరబ్రహ్మానికి.

ఆ రోజు చేతి కందిన నాలుగొందలు తీసుకుని



భారమా' ఆడుతూంది—వెళ్దామా?''

''ఏమీ అక్కర్లే. ఇక నుంచీ మహిళా మండలికే గాదు, సినిమాలకీ, షైర్లకీ గూడా స్వస్తి పాడి నట్లే అనుకోండి'' అంది సుగుణ.

'అమంగళం ప్రతిహతమవుగాక' అనుకున్నాడు పరబ్రహ్మం.

ఆ రాత్రి గింద్ర ఉప్పులో నాలుగు బీర

ఆలోచనలో పడిపోయిన పరబ్రహ్మం మర్నాడుదయం కడగని ఫ్లాస్కులో నుంచి వంచిన చల్లారిన కాఫీ ఇచ్చిన శ్రీమతి వైపు భయభక్తులుట్టిపడేలా చూస్తూ ''అన్నట్లు ఇవాళ చేతి క్యాస్త డబ్బొస్తుంది. సాయంత్రం బట్టల కొట్టుకు వెళ్దాం. మంచి చీర లో రెండు తీస్కుందువుగాని'' అన్నాడు.

ఇంటికి వెళ్ళేముందు బట్టల షాపుకి వెళ్ళేడు.

షాపు యజమాని పొద్దుట్నించీ తన కోసమే ఎదురు చూస్తున్న వాడిలా కనిపించేడు పరబ్రహ్మానికి. కాఫీ తెప్పించేడు. ''ఈ మధ్య రావడం మానేశారేర్ మీరు'' అని విచారం వ్యక్తపరచేడు. గ్లాస్ పేన్స్ వెనకని చీరల దొంతరల్లోకి చూస్తున్న తనతో ''అవన్నీ నేత చీరలుసార్—తమకు పనికిరావు''

ఆపి రూలింగిచ్చి కూర్చోబెట్టి వరుసగా ఒక దాని మీదొకటి పడెయ్యసాగేడు చీరలు — రంగులు, పూలు, డిజైన్లు, మొజాయిక్ పాటర్న్‌లు.

మొత్తానికి మూడు చీరలు ఎంపిక చేసి, ఇంట్లో చూపించి అప్రూవ్ అయితే తీసుకుంటానని చీరల ప్యాకేజీతో ఇంటి వైపు నడిచేడు పరబ్రహ్మం.

శ్రీమతి ద్వారంలోనే నిల్చుంది ప్రసన్న వదనంతో.

పరబ్రహ్మం ముఖం వెలిగిపోయింది. చీర విప్పి బార్డర్ చూపినట్లు వెనక్కి మడిచిన మోచేతిని విప్పి చీరల ప్యాకేజి చూపించేడు.

ప్రసన్నత విస్మయంలోకి మారగా "ఏమిటదీ?" అన్నది సుగుణ అనుమానంగా.

"హహ్హ! చీరలు... సిరీస్? సాడియా!" అన్నాడు పరబ్రహ్మం నాటకీయంగా.

వెంటనే సుగుణ ముఖం ప్రశ్నంకై పోయింది. "చీరలా!"

ఆ ముఖ వాలకానికి కుంగిపోయినాడు పరబ్రహ్మం. ఇన్నేళ్ళు కాపరం చేసినా తను గ్రహించ లేని విధంగా సీరియల్ నవలలా అనుకోని మలుపులు తిరుగుతూనే ఉన్నది శ్రీమతి ప్రతి చర్య. "ఏం... చీరలు కావాలన్నావ్‌గా?" అన్నాడు.

సుగుణ మాటాడ్లేదు. ఒకసారి చిరాకుగా నఖ శిఖ పర్యంతం చూసింది. "సర్లెండి, ముందు ఇంట్లోకి వస్తారా, చీరల మూటలబ్బిలా అక్కణ్ణుంచునే మాట్లాడ్తారా?"

భర్తృత్వం అంత థాంక్‌లెస్ ఫుల్‌టైమ్ జాబ్ ఇంకోటి లేదనిపించింది పరబ్రహ్మానికి. "హుఁ" అని తాత్త్వికంగా ఒక నవ్వు విరిచేసి ఉదాసీనంగా ఇంట్లోకి నడిచేడు.

సుగుణ ఇచ్చిన కాఫీ తీసుకోవలేదు. బట్టలూ మార్చుకోలేదు. విరక్తిగా కూర్చున్నాడు.

గ్రహింపుగా సుగుణ వచ్చి భుజం మీద చెయ్యి వేసి లాలించింది. నెమ్మదిగా "తలనొప్పిగా ఉందా? సో సారీ" అంది. కాస్త విమిరేక "అది కాదండీ— ఆఫీసు నుంచి మీరు సరాసరి ఇంటికొచ్చెయ్యక ఆ పాడైన చీరలషాపు కెందుకెళ్ళారు? పొద్దున్నెప్పుడో తిని వెళ్ళారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోకపోతే ఎలా!" అన్నది.

పరబ్రహ్మం అయోమయంలో పడిపోయినాడు. 'మరి ఈ చీరల కోసం గాకపోతే రాత్రి ఆ కచేరీ, తని ఆవర్తనం ఎందుకూ!' విసుగ్గా అనుకున్నాడు మనసులో.

ఆ రాత్రి పిల్లల్నిద్రపోయిన తరవాత ట్యూబ్ లైట్ వెలుగులో చీరల్ని తీసి పరిశీలించింది సుగుణ. "ఈ చీర బార్డర్... అబ్బ! ఎంత బాగుందో! అంచుకూడా!"

సగర్వంగా చూడకుండా ఉండలేకపోయినాడు పరబ్రహ్మం. 'దా[illegible]ంప తెగిరి—ఎంతైనా చదివింది ఇంజనీరింగ్ కదా!'

"ఇంత చక్కటి బార్డరూ అంచూ వేశాడా!" భర్త కళ్ళు తన కళ్ళలోకి చూడగానే అంది సుగుణ. "ఏం లాభం! ఈ ముదురు రంగు చూడండి. ఎంత చండాలం చేశాడో చీరకీ ముదురు రంగు వేసి! ఛ్ఛ! ఎబ్బే!"

రెండో చీర చూడసాగింది. "ఆఁ— ఇదండీ రంగు. రంగంటే ఇట్లా ఉండాలి. అబ్బ! కళ్ళ కెంత హాయిగా ఉందో ఈ రంగు చూస్తుంటే! చూడండి మీరు — ఏం బావుళ్ళే?" అంది చనువుగా.

పరబ్రహ్మం 'అవు' నన్నట్లు తలూపినా దిగులుగా భార్య ముఖంలోకి చూస్తూ భయ పడదే హాలతో అన్నాడు: "మరి బార్డరూ అవీ?"

"అదే చూస్తున్నా" అంటూ పరిశీలనగా చూసింది సుగుణ. రెండు నిమిషాలు పోయాక విరక్తిగా నవ్వింది. "చెడగొట్టేశాడండీ. బార్డర్‌తో పాడు చేశాడు చక్కటి రంగుని... ఛ్ఛ... పిటీ!"

## సాకు - బేకు

ఒక ఆంధ్రుడు కన్నడిగుడు చేస్తున్న విందుకు వెళ్ళాడు. అందరూ భోజనం చేయడం ప్రారంభించారు. ఆయనకు రెండు మాటలు వినబడుతున్నవి—సాకు అని, బేకు అని. అయితే పదార్థం కావాలంటే ఏ మాట వాడవలెనో, వద్దనడానికి ఏ మాట వాడవలెనో అతనికి తెలిసింది కాదు. తనకు కావలసిన పదార్థం వచ్చినప్పుడల్లా కొంచెం 'సాకు' అనడం సాగించాడు. కన్నడ, తెలుగు పదాలను కలిపి వాడుతున్నాడు. ఆ వడ్డన చేసే వాడు ఆయనకు వడ్డించకుండా వెళ్ళిపోతూ ఉండేవాడు. కడుపు మండి పోతున్నది. ఎవరూ ఏదీ విస్తరిలో వేయకుండా పోతుండిరి. ఆయన విసుగెత్తిపోయి, ఆ తరవాత, ఎవరో రాగానే—"ఏమయ్యోయ్! అరగంట నుంచి ఒక్కరూ నాకు సాకలేదు. నీ సాకు చట్టుబండలు గానూ, నీవైనా రెండు బేకులు వేసిపో" అన్నాడు. ఆపరిస్థితిని విన్న వాళ్ళు విరబడి నవ్వారు.

పరబ్రహ్మం ఇహ మాట్లాడ్లేదు. ఆందోళనగా తన భవిష్యత్తు నూహించుకో సాగేడు.

"ఉండండి. పోనీ ఈ చీర చూతాము" అంది సుగుణ, ఎట్లాగైనా భర్తకి ఫూరట కలిగించాలని తపనపడుతూన్న దానిలా.

కొన్ని వందల సెకన్లు చూసీ చూసీ చూసింది. ఆ పైన అన్నది: "గుడ్డ చక్కగా ఉందండీ, మిసమిస లాడుతూ. చాలా నాణ్యమైన గుడ్డ. కావడానికి కాటన్ అయినా పాలీస్టర్‌లా ఉంది. చూడండి మీరు, ప్లీజ." పరబ్రహ్మం చేత్తో నిమిరి చూసిందాకా వదల్లేదు. "ఎటొచ్చీ ఈ చీరకి ఆ మొదటి చీర బార్డరూ, రెండో చీర రంగూ ఉంటే... అబ్బ... ఎంత బాండేదో... వూఁ.., కదండీ?"

పరబ్రహ్మం మాట్లాడ్లేదు. క్రుద్ధంగా తల వంచుకుని మూటలబ్బిలానే మడతలూ అవీ సరిజూసి మళ్ళీ ఆ ప్యాకేజీలోకి సర్దుకోసాగేడు.

ఆ తరవాత నెమ్మదిగా అసలు సంగతి చెప్పింది సుగుణ. "నిన్న మధ్యాహ్నం కమ్లా విమ్ల వాళ్ళింటికి వెళ్ళానండీ. ఆవిడ మొన్నీ మధ్యనే తీసుకుందిట చీరలు రెండు. ధర కూడా చాలా తక్కువ. ఎనభై, తొంభై. ఇప్పుడు మీరు తెచ్చిన మూడు చీరల ఖరీదులో అయిదు చీరలొస్తాయి చూడండి. వాళ్ళాఫీస్‌లో పని చేసే ఎటెండర్ ఒకతను నెల కోసారి బొంబాయి వెళ్ళి తెస్తాట్ట. ఎంత చవకో! మళ్ళీ చీరలు గూడా ఎంత చక్కటి చీరలనీ! లేత లేత...'

"వంకాయలు" అని చికాగ్గా అవతలికి వెళ్ళి పోయాడు పరబ్రహ్మం.

మర్నాడుదయం పరబ్రహం ప్యాకేజీ పట్టుకుని ఆఫీసుకు వెళ్తూ ఆఖరి అర్థింపుగా అన్నాడు— "చూడూ నిన్న ఒక అర్థగంటసేపు కిందవి మీదివి తీసి ఈ చీరలు సెలెక్ట్ చేసి తీసుకొచ్చేను. పాపం, కాఫీకూడా తెప్పించేడు. మర్యాదస్థుడు ప్లీజ్! ఈ ఒక్కసారి కనీసం ఒక్క చీరయినా తీసుకోకపోతే బాగుండదు."

"హయ్యో రామ!" నవ్వుతూ విస్తుపోతూ తల పట్టుకుంది సుగుణ భర్త అమాయకత్వానికి. "మీ అర్థగంట సేపటికే అంత మొహమాటపడి పోతున్నారు. చీరల కొనుగోలంటే ఏంటనుకున్నారు? నేనూ, మా పిన్నీ గంటసేపు కనీసం చూసేవాళ్ళం; మళ్ళీ ఒక్క చీర కూడా తీసుకునే వాళ్ళం కాదు. చీరల బేరమంటే అంతే మరి. మీ మొగాళ్ళ కేం తెలుస్తుంది? భలేవారు!"

ఆ షాపతనూ, అతని మన్ననా మర్యాదా, ఆ కాఫీ గ్లాసందించిన ఒద్దికా, వోరిమితో కూడిన అతని చిరునవ్వూ మనస్సులో మెదిలింది పరబ్రహ్మానికి. "ఛ్ఛ! అది నిజమే నోయ్. కాని ఇక్కడ పరిస్థితి వేరు" అంటూండగానే ఒక బ్రిలియంట్ ఐడియా వచ్చింది. "ఆ షాపతను నాకు క్లబ్ ఫ్రెండ్. పేకాటలో రెండు మూడుసార్లు డ్యూ కూడా పెట్టేను. ప్లీజ్. ఒక్కచీర తీసుకుంటానోయ్."

సుగుణకు జాలి వేసింది. 'ఏమో లెద్దూ—పాడయింది ఒకే చీరగదా. ఒక్కలా మథనపడుతున్నాడు. ఎందుకీ ప్రాణిని క్షోభ పెట్టడం' అనిపించింది. చిట్టచివరి అన్నది—"సరే, మీ ఇష్టం. కానీ ఆ మిగతా డబ్బు ఇచ్చేసి వెళ్ళండి. మధ్యాహ్నం కమ్లా విమ్ల వాళ్ళింటికి ఆ చీరలబ్బాయి వస్తాడు. మంగ్ళా పరమేశ్వర్ కూడా వస్తానంది. ఒక మూడు చీరలు అతన్దగ్గరే తీసుకుంటాం."

ఆ మధ్యాహ్నం సుగుణ వెళ్ళేసరికి కమ్లా విమ్లా, మంగ్ళా పరమేశ్వర్ ఇద్దరూ తనకోసమే ఎదురు చూస్తున్నారు. ఆ చీరల కుర్రాడు మాత్రం ఇంకా వచ్చినట్లు లేదు. "నేనే లేటేమో ననుకున్నా" అంది నవ్వుతూ.

"ఇంకా రాలేదు కుబేరకుమార్." అతన్నిగురించీ, అతని బిజినెస్ గురించీ వివరిస్తూ అన్నది కమ్లా విమ్ల. "ఈ చుట్టుపక్కల ఉన్న నాలుగైదూళ్ళు తిరిగొస్తుంటాడు. ఎంత గిరాకీ అనీ, సుగుణగారూ. అసలు నా అనుమానం ఇవ్వాళ అతనికి కబురైతే చేశాం గానీ చీరలేమయినా మిగిలి ఉన్నాయో లేదో మన అదృష్టం మరి. చూడాలి."

కొంచెం కలవరం కలిగింది సుగుణలో. 'మీ

రెప్పుడూ తీసుకునే వారేగా! ఈసారికి నాకీ మీరాగండి. ఏవైనా ఉంటే నే తీసుకుంటా' అందామనుకుని ఆగిపోయింది. 'ఎన్ని తెస్తాడో ఇంతకీ ఇతను! కుబేరకుమార్‌ట! ఎంత చక్కటి కొత్తరకం పేరో!' అనుకుంది.

ఇంతలో కుబేరకుమార్ రానే వచ్చేడు. మణికట్టుకు స్టీలు కడియం, రవ్వ మాసిన గడ్డం—కాలేజి స్టూడెంట్‌లా ఉన్నాడు. చేతిలో సూట్‌కేస్—"నమస్తక్కా" అంటూ నవ్వుతూ వచ్చేడు. "సారీ, అక్కా, వాళ్ళయిదు మంది దగ్గర అడ్వాన్స్ తీసుకోమంటే. వాళ్ళు తాన్కి బోయి మారిచ్చి వస్తున్న."

కమ్లా విన్న గర్వంగా అన్నది. "ఫరవాలేదులే గాని, ఇంతకీ చీరలు ఏ మన్నా తెచ్చేవా, ఉత్త సూట్‌కేస్ పట్టుకొచ్చేవా?"

సిన్సియర్‌గా నవ్వేడు కుబేరకుమార్. "మీరు జెప్పింపుతె తేకుంటొస్తనా, అక్కా? స్పెషల్ చీరలు మూడంటె మూడె ఉన్నయి. అవి నేను ఇంట్ల దాపెట్టుకుంటి—మీరు చెప్పంపంగనె తెచ్చేసిన."

సుగుణా, మంగ్స్ట్రా, కమ్లా ముగ్గురూ కంగారు పడ్డారు.

"దాన్దేవుంది. కాకపోతే తలా ఒకటి తీసుకుంటాం. మల్లా నెక్స్ట్ వీక్‌లో ఎలాగా వెళొస్తావుగా నువ్వు" అంది కమ్లా.

కుబేరకుమార్ కూర్చున్నాడు సిమెంట్ నేల మీదే. ముందు దస్తీ తీసి సూట్‌కేస్ భద్రంగా తుడిచేడు. చాలా ఖరీదైన సూట్‌కేస్ వి.ఐ.పి. వాలు గొందులు దాకా చేస్తుంది. ఆ తాళాలు తీస్తూ తుడుస్తూ చెప్పుకుపోయినాడు. "ఏం జెప్పనక్కా! నే నీ చీరల బిజినెస్ పెట్టి పెద్ద పరేషాన్‌బడి పోయిన్నన్కోరాదు. ఏ యక్క కియ్యకపోయినా నారాజయితరు. నాకెమొ పెద్ద ఇండ్ల... ఏం లేదు. ఏదో మీ అసుంటి తెలిసినోళ్ల కోసన ఇది షురూ జేసిన..." ఇబ్బందిగా నవ్వేడు. "ఇంగిప్పుడు నేను మూస్కొందామన్న మూస్నిచ్చేటట్ల లేరు. పెద్ద పరేషానన్కోరాదు. మల్ల యిదే బిజినెస్ సికింద్రాబాదులో మావోడు జేస్తుండు. ఏయిలకెంయిలు కమాయిస్తాండు."

ఇంకా చెప్పుకు పోతున్నాడు. కుబేరకుమార్. సూట్‌కేస్ తెపకోసారి తుడుస్తూ, మూత తెరవబోతూ, మళ్ళీ అంతలోకే మరేదో జ్ఞప్తికి వచ్చి ఆ ఉదంతం చెబుతూ వి.ఐ.పి. సూట్‌కేస్ తాళాలతో నిర్లక్ష్యంగా ఆడుకుంటూ.

సరిగ్గా పది నిమిషాల తరవాత త్రుటికాలంలో తాళాలు తీసి సూట్‌కేస్ మూత తెరిచేశాడు కుబేర కుమార్!

మూడు వైపులా ఉన్న కుర్చీల్లోంచి ముగ్గురూ ముందుకు వంగేరు.

ముచ్చటగా మూడే చీరలున్నయ్. ఒకటి నీలం, మరొకటి గులాబీ రంగు, మరొకటి పసుపు పచ్చరంగు. మూడూ తమకు నచ్చిన రంగులే—కంటికి కాహ్లాదంగా కన్పించే లేతరంగులు.

"అక్కా, మనత (మనదగ్గర) ఈ రంగులంత పసందు జెయ్యరుగని బొంబైలనైతె ఈ రంగు చీరల్గట్టినంక ఇంకో రంగు మీదికి వాన్ల నజరే (చూపు) పోదన్కోరాదు! ఆ రంగులన్నాస్తే పరేషానై పోవాలన్కోరాదు."

"నిజమే, కమ్లా. హైక్లాస్ లేడీసంతా ఇట్లాంటి లేతరంగు చీరల్నే కట్టుకుంటార్ట. మా వారి షర్టూ, ప్యాంటూ అన్నీ లేతరంగువే" అన్నది మంగ్స్ట్రా పరమేశ్వర్.

కమ్లా విన్న విశ్లేషణాత్మకంగా ఆలోచిస్తూ అన్నది: "అది సరేలే గాని నువ్వు పోయిన్సారి వచ్చినప్పుడు హేమామాల్ని సారీస్, రేఖా సారీస్, రాఖీ సారీస్ తెస్తానన్నావుగా! ఏమైంది మరి?"

అక్క కమ్లా అమాయకత్వానికి నుదురు కొట్టుకుంటూ నవ్వేడు కుబేరకుమార్. "అయ్యో అక్కా! కూసం (గురుతు) బట్టనే లేదా? మల్ల ఇవేం చీరలనుకున్నవ్?"

కమ్లా విన్న ముఖం చిన్నబుచ్చుకోగానే ఆ గాలివాటు చాన్స్ పట్టేసుకుంటూ అన్నది మంగ్స్ట్రా పరమేశ్వర్: "నే పట్టేశా, కుబేర్కుమార్. ఆ లేత గులాబీరంగు చీర హేమామాల్ని సారీ కదూ?"

మెచ్చుకున్నట్లు చూసి మంగ్స్ట్రా కేసి తలూగిస్తూ అన్నాడు కుబేరకుమార్: "కరట్—కరట్టక్కా. అక్క శానా ఉషారున్నది. ఏమొ అనుకున్నగనీ!"

సుగుణా పరబ్రహ్మం ఈ అయోమయంలో పడిపోయి నోరు తెరిచి అటూ ఇటూ చూస్తూండి పోయింది.

కుబేరకుమార్ కొత్త ఖాతాదారు తెరిచిన నోటినో కంట కనిపెడ్తూ, కావాలనే ఇగ్నోర్ చేస్తున్నాడు.

చాలాసేపు ఆలోచించి అన్నది సుగుణ: "తెలుగు సినిమా తారల చీరలు కూడా ఉంటయ్యా?"

"అన్నీ ఉంటయ్యక్కా—అవి తెస్తలే న్నేను. సికిందర్బాదుల మా వాడు మదరాస్ బోయి తెస్తడు. నేను జూస్న. శిరదేవి, జయప్రదా, జయసుధా, జోత్‌లచ్చిమి, జయమాల్ని సారీస్."

"అమ్మయ్యో! జ్యోతిలక్ష్మి, జయమాలిని సారీస్ కూడానా!?"

"అవు, అకా." భృకుటి ముడిచేడు కుబేర ఇందులో వింతేముందన్నట్లు. "జోత్‌లచ్చి, జయమాల్ని సాడీల్గూడ ఉంటయి. కనీ నెరువు జరంత తక్కువ ఉంటది. బొడ్డు కింద గ్గడ్తె మోకాళ్ళకి జరంత కింది దన్క వస్తది. అంతే. కనీ సాడీ శనా బాగుంటదక్కా. మనగ్గవాల్నంటె మావోడి కెల్లి దెప్పిస్త." ప్రశ్నార్థకంగా చూసేడు.

"వద్దులే...వద్దులే గాని, ఈ చీరల్పేంగతే చెప్పు మరి?" బెరాన్ని వో కొలిక్కి తెచ్చుకుంటూ అన్నది కమ్లా.

"అక్కా, హేమామాల్ని సాడీ నువ్ దీస్కో. ఆ కలర్ నీకు మంచిగుంటది. రేఖా సాడీ మంగ్స్ట్రా అక్క దీస్కుంటది. నీలంరంగు సాడీ గీ కొత్తక్క దీస్కుంటది" అని సుగుణ కేసి తిరిగి అడిగేడు—"ఏమక్కా?"

బుద్ధిగా తలూపింది సుగ్నా పరబ్రహ్మం. 'తగాదా లేకుండా చక్కగా రంగులు కూడా పంచి పెట్టేడు. చీరలమ్మే అబ్బి అంటే ఇట్లా ఉండాలి' అని మనసులో అనుకుంది. "కానీ 'ఆయన' అడిగితే ఈ చీర పేరు ఏమని చెప్పాలి?" అడిగింది. "కుబేరకుమార్, మరి ఈ చీర పేరేంటో చెప్పావ్ కాదేం?"

కుబేర్ ఆ ప్రశ్న వినగానే జ్ఞాపకం చేసుకుంటున్నట్లు కళ్ళు మూసుకున్నాడు. మూసిన కుడిచేతి బొటనవేలితో నెమ్మదిగా నుదురు కొట్టుకుంటూ "అదీ—అదీ—చ్—చెప్తనక్కా యాదిమరిశిన" అని కళ్ళు తెరిచి సుగ్నా పరబ్రహ్మంని చూడగానే గుర్తొచ్చిన వాడిలా "ఆఁ! పూనందిల్లం సాడీ, అక్కా. పూనం దిల్లం సాడీ" అన్నాడు.

సంతోషంతో విచ్చుకొంది సుగుణ. చీర తీసుకుని అటూ ఇటూ చూసింది. మధ్యన కాస్త పోగులు పోయినట్లుండటం చూసి "ఇదిగో...ఇటు చూడు. ఇక్కడిట్లా ఉందేం?" అనడిగింది.

దూరం నుంచే మెడ నిక్కించి చూసేడు కుబేర్. "అదేం గాదక్కా—టెచ్చర్లనే ఉంటదట్ల, ఏంగాదక్కా—అదేం గాదు" అన్నాడు సౌమ్యంగా.

తనూ అడిగింది మంగ్స్ట్రా. "ఇక్కడ చూడు, కుమార్. రంగులో కొంచెం మార్పుగా ఉందేమో?"

మళ్ళీ కూర్చున్న చోట్నించే మెడ నిక్కించేడు కుబేర్. "అదా—అది డైయింగ్‌ల జర అక్కడక్కడ ఉంటది. ఏం గాదక్కా, అదేం గాదు."

కమ్లా విన్న సంతృప్తిగా "మొత్తానికి హేమామాల్ని సారీ కొనిపించేవ్ మా చేత" అన్నది.

"నేనూ పూనందిల్లం సారీ కొనడం ఇదే ఫస్ట్ టైమ్." అంది సుగ్నా నవ్వుతూ.

మంగ్స్ట్రా పరమేశ్వర్ "అయితే నేను రేఖా—నా సారీ రేఖా సారీ అన్న మాట" అంది చీరని ఒళ్ళో నిమురుకుంటూ.

## గడియారం జోక్

గడియారం సరిగానే ఉంది. అందరూ క్లాసుల్లోకి వెళ్ళారు. ప్రధానోపాధ్యాయుడు కూడా క్లాసులోనే ఉన్నాడు. ఒంటి గంటకు లాంగ్‌బెల్ కొడతారు. ఆరోజు పన్నెండుముప్పావుకే లాంగ్‌బెల్ వినిపించింది. మామూలుగానే బెల్ అయింద నుకుని అందరూ క్లాసులు వదిలి బయటకు వచ్చారు. ప్రతి వారూ తమ గడియారం చూసుకుని 'ముందుగా గంట కొట్టారు. ఏ మబ్బా' అని ఆశ్చర్యపోయారు. హెడ్‌మాస్టారూ అలాగే ఆశ్చర్యపడ్డారు. అయితేనేం జరగవలసిన అల్లరి జరిగిపోయింది. పిల్లలు ఇంటికి పోవడం సాగించారు. ఆ బెల్ అలా మోగుతూనే ఉంది, మధ్య మధ్య ఆగుతూ. ఎవరో అల్లరికి ఈ పని చేసి ఉంటారని అనుకుని బెల్ ఎవరు కొడుతున్నారో చూద్దామని వెళ్ళాడు ప్రధానోపాధ్యాయుడు. త్రాడు లాగితే మోగే గంట అది. బయట వరండాలో ఉంది అది. హెడ్‌మాస్టరు అక్కడకు వెళ్ళాడు. బెల్ మోగుతూనే ఉంది. ఆ గంటను మోగించే త్రాడును ఒక కుక్క తోకకు కట్టారు ఎవరో. అది తోకను లాక్కున్నప్పుడల్లా గంట మోగుతూ వచ్చింది. ఇటువంటి అల్లరులు క్రమశిక్షణకు వ్యతిరేకమే! అయితే, వాటి వలన చెప్పనలవికాని హాస్యం పెల్లుబికింది.

ఇంతలో "కమ్లా, కమ్లా" అంటూ బయ్టనుంచి విష్ణుమూర్తి గొంతు వినిపించింది.

చాలిక కరుచుకుంటూ "సెలొచ్చినట్టుందక్కా. ఈ దినం సీయల్ బెట్టేస" అన్నాడు కుబేర కుమార్. విష్ణుమూర్తి ఆఫీసులోనే పని చేస్తున్నాడు.

తలుపు తీసింది కమ్లా.

మంగ్మా, సుగ్మా లేచి "నమస్తే" అన్నారు.

ప్రతి నమస్కారం చేసి ఇటు తిరిగి చూసేడు విష్ణుమూర్తి. "ఏమోయ్, కుబేరయ్యా! ఆఫీసుకు సెలవు పెట్టి బేరం చేసుకుంటున్నావా?" అన్నాడు నమస్తే అందుకుంటూ.

ఒక చేతిని వలుపుకుంటూ, మరో చేత్తో తల గోక్కుంటూ నక్కి నక్కి నవ్వుతూ "ఏదో బతకాలె గద్సార్" అన్నాడు కుబేరయ్య.

ఆ సాయంత్రం చీరల సం॥ తడిగిన పరబ్రహ్మానికి చెప్పింది సుగుణ—"ఒక్క చీర దొరికిందండీ కష్టం మీద—అదీ ఈ మధ్యాహ్నం నే వెళ్ళబట్టి. లేకపోతే ఇది కూడా హేమామాల్నో, రేఖానో కొట్టేద్దురు."

భృకుటి ముడిచేడు పరబ్రహ్మం. "ఆదేంటి? వాళ్ళెవరు? ఇక్కడి కెందుకొచ్చేరు?" అంటూ వాకబు చేశాడు.

నవ్వుతూ "అదేనండీ—నిన్న పరిచయం చేశా నే—వాళ్ళే" అంటూ చీరల పేర్లూ, ధరలూ వివరించింది సుగుణ, వింటూ పరబ్రహ్మం నిస్తపోగా.

ఆ చీర కట్టుకునే అవకాశం అంత తొందరగా రాలేదు సుగుణకి. మామూలు మహిళా మండలి సమావేశాలకి కట్టుకెళ్దామంటే మనసూ ప్కరించ లేదు. ఆటీవల వచ్చిన పండక్కి పరబ్రహ్మం బలవంతం చేసి తను తెచ్చిన చీరే కట్టించాడు.

చివరి కెప్పుడైతేనేం ఆ శుభరాత్రి రానే వచ్చింది.

మహిళా మండలి వార్షిక సమావేశం—ప్రఖ్యాత రచయిత్రి సుమతీదేవి ముఖ్య అతిథి. సాయంత్రం అయిదు గంటలకు సమావేశం ప్రారంభం. మహిళా మండలి కాంపౌండ్ నిండా ఫెళఫెళ్ళాడే రంగుల చీరలూ, జాకెట్లూ.

కాంపౌండ్‌కి కొంచెం దూరంగా కాలేజీ కుర్రాళ్ళు, తదితర కిషోరీ బాయిను మునిగాళ్ళ మీద నిల్చుని ఎత్తు తక్కువ కాంపౌండ్ లోపలికి వస్తున్న సభ్యురాండ్రని చూస్తూ నిల్చున్నారు.

పూనందిల్లం సారీ కట్టింది సుగుణ. లేత నీలం రంగు పూలీ పూలీ చీర పైన మఖమల్ డిజైన్లలా ఎంబ్రాయిడరీ చేసిన నీలపు రంగు వలయాలు మాచ్ అయ్యేట్లుగా అదే లేత నీలం పోలిస్టర్ బ్లౌజు వేసుకుంది. 'నీలాకాశం నుంచి విహారాని కొచ్చిన నీలందిల్లంలా కన్పిస్తూందిరా అనుకుంటున్నారేమో వాళ్ళు నన్ను గురించి' అనుకుంటూ కాంపౌండ్‌లో అడుగిడుతూ అటూ ఇటూ చూసింది.

ఒక పక్కన లేత గులాబీ నిష్మా, మరోవైపు లేత పసుపు పరమేశ్వరూ పరిగ్గా తనలాగే మాచింగ్ బ్లౌజెస్‌లో...

వేదిక దగ్గర ముందు వరసలో ఖద్దరు చీరా, బ్లౌజూ, పౌడరు కూడా సరిగా అద్దని ముఖాన బోలెడు కుంకుమ అద్దిన బొట్టుతో, బాగా విచ్చుకున్న తామరపువ్వు లాంటి ముఖాన స్వచ్ఛమైన, సరళమైన పలకరింపుతో పలకరించడాని కొచ్చిన వాళ్ళని పలకరిస్తూ కూర్చుంది సుమతీదేవి.

చాలామంది పలకరించేరు—"చీర చాలా బాగుంది. ఎంతకి తీసుకున్నారు?" అంటూ. పలకరించని వాళ్ళు కూడా మెచ్చుకోలుగా చూడటం గమనించుకుంటూంది సుగుణ.

గులాబీమాల్నీ, పసుపు రేఖా కూడా అదే పందిడిలో ఉన్నారు.

ఫంక్షన్ ప్రారంభమైనాక కూడా పరామర్శలు నడుస్తూనే ఉన్నయ్.

కొన్ని చోట్ల మాత్రం అప్పుడప్పుడు సుమిత్రా దేవిని గురించీ, సుమిత్రా దేవిని గురించీ, సుభాత్ దేవిని గురించీ ముచ్చటించుకుంటున్నారు.

"మీ కోసం ఎవరో వచ్చేరమ్మా!" మహిళా మండలి ఎటెండరు వచ్చి చెప్పింది సుగుణకు.

కూర్చున్న చోట్నుంచి కాస్త ఇవతలకు రాగానే అల్లంత దూరాన కన్పించిన ఆడబిడ్డని చూసి "ఓహ్...ఓహ్" అంటూ సంతోషంగా ముందుకు నడిచింది.


# అభినందనలు

**1982 మే నెలలో మా వద్ద ఇంజనీరింగ్ ఎంట్రన్స్ కోచింగ్ తీసికొన్న వారిలో దాదాపు 240 సీట్లు వచ్చినట్లు విద్యార్థులు వ్రాసిన ఉత్తరముల ద్వారా తెలిసినది.**

**వారందరికీ మా అభినందనలు. ఇంకా కొంతమందికి సీట్లు వచ్చాయని వారి స్నేహితులద్వారా తెలిసింది. వారు వెంటనే వారి రిజిష్టరు నెం. తో సహా తెలియజేయ గోర్తాము.**

**ఇట్లు.**

యల్. రత్తయ్య, **డైరెక్టర్**

**విజ్ఞాన్ ట్యుటోరియల్స్, బ్రాడీపేట, గుంటూరు-2.**

పరబ్రహ్మం చెల్లెలూ, సుగుణకి ఆడబిడ్డా డాక్టర్ శ్రీలక్ష్మి ఆత్మీయతతో నవ్వుతూ తనూ ఎదురు నడిచింది.

"ఓహ్..ఏంటిది, వదినా, నువ్వు ఉత్తరం పత్రం లేకుండా ఎక్కణ్ణుంచీ రావడం?"

"అనుకోకుండ హైదరాబాద్‌కు వచ్చేశాం చూడు, వదినా. మద్రాసుకి వారి కేదో కాన్ఫరెన్సుకి వెళ్ళాల్సొచ్చింది. నేనూ సెలవుపెట్టి బయలుదేరాను బాబుతో సహా."

"ఓహ్... అన్నయ్య కూడా వచ్చేరా? ఎంత అదృష్టం!"

"ఇష్, ఏమిటొదినా... ఇహ సిగతా ఇంటిదగ్గర మాట్లాడుదుగాన్లే. పద, నేనూ కాసేపు కూర్చుంటాను. మీ మహిళా మండలి కార్యక్రమాలు ఎట్లా ఉంటయ్యో చూదాం." ముందుకు నడిచి వేదికపైనున్న రచయిత్రికీ, అధ్యక్షురాలికీ చిరునవ్వుతో నమస్కారం పెటి మరీ కూర్చుంది డాక్టర్ శ్రీలక్ష్మి.

నల్లని చిన్న బండి చక్రాలు అద్దిన తెల్లని నూలు చీర కట్టుకుంది శ్రీలక్ష్మి. నూలుచీరే గాని అందరి దృష్టి దాని మీదే ఆన్పించింది సుగుణకు. అంతేకాదు, వేదిక మీద కూర్చున్న రచయిత్రీ, ముందు వరసలో తమ ఆడబిడ్డా నలతన్నైన నన్నటి నూలుచీరల్లో నిరాడంబరంగా కన్పించేరు.

ఆ రాత్రి ఇంట్లో కబుర్లతోటే పొద్దుపోయింది. డాబా మీద గ్లాస్గో పంచె ఆరేసినట్లు వెన్నెల—పిల్లలు బొంబాయి బావతో, మేనత్త తెచ్చిన ఆట వస్తువుల్తో ఆడుతున్నారు నిద్దరనేది మరిచేపోయి. పరబ్రహ్మం బావగారితో నవ్వుల పారవశ్యంలో మునిగి తేల్తున్నాడు.

మర్నాడుదయం స్నానాదికాలైనాక ఫొటోలు దిగటానికి సిద్ధమవుతున్నారు.

శ్రీలక్ష్మి బలవంతం చేసి తను బొంబాయి నుంచి తెచ్చిన నూలు చీర కట్టించింది సుగుణొదిన చేత.

సుగుణ మనసంతా పూనందిల్లం మీదే ఉంది. ఆపుకోలేక గర్వంగా ఆడబిడ్డతో అన్నది: "ఇక్కడికీ బొంబాయి చీర లొస్తాయొదినా. నిన్న నే కట్టుకున్న చీర చూశావుగా—సరిగా చూశావో లేదో? ఉండు, చూద్దూగాని."

శ్రీలక్ష్మి వద్దంటున్నా వినకుండా వెళ్ళింది సుగుణ.

చూసింది చీరని శ్రీలక్ష్మి—వదిన ముఖంలోకీ, చీరలోకీ, వదిన ముఖంలోకీ, మళ్ళీ చీరలోకీ పరీక్షగా. "వదినా, ఎన్ని తీసుకున్నావీ చీరలు?"

సుగుణకు విచారం వేసింది. 'కనీసం రెండన్నా తీసుకోకపోతినే. పాపం, తనకీ నచ్చినట్లుంది' అనుకుని అన్నది. "ఎన్నోనా! మా ముగ్గురికీ తలా ఒకటి దొరికింది. నీకు నచ్చితే నువ్వు తీసుకో, వదినా, నిజం."

"నేనా!" విస్తుపోయింది శ్రీలక్ష్మి. కాసేపు వదిన ముఖంలోకి చూసి అన్నది నెమ్మదిగా: "అందుక్కాదులే, వదినా. కానీ నాకో మాట చెప్పు. ఈ చీర పేరేమిటి?"

"పేరా? ఎందుకు?" విస్మయంగా అన్నది సుగుణ. "పూనం దిల్లం. మరొకామె తీసుకున్న చీర పేరు హేమామాలిని—మరో చీర రాఖీ పాకీ."

"అట్లాగా!" నవ్వాపుకోడానికి యత్నిస్తూ అన్నది శ్రీలక్ష్మి: "ఈ అంచు కూడా చాలా చక్కగా కుట్టి ఉంది. ఈ వూళ్ళోనే కుట్టించేవా ఈ ఎంబ్రాయిడరీ?"

"లేదు. అంతా బొంబాయిలోనే . . ." తన కా బాదరబందీ ఏమీ లేదన్నట్లు చేయి వూపింది సుగుణ.

అప్పుడు చిరునవ్వు నవ్వింది ఆడబిడ్డ. "వదినా, నువ్వు అమాయకురాలివని తెలుసుగాని ఇంత అమాయకురాలి వనుకోలేదు." నివ్వెరపోతున్న సుగుణ భుజం మీద చేయి ఉంచి దగ్గరికి తీసుకుంటూ, "కంగారు పడకులే. ఇప్పుడు చెప్తే నీ క్కష్టం అన్పిస్తుందేమోగానీ నే చెప్పకపోతే ఇంకా కష్టం అన్పిస్తుంది" అన్నది.

"ఏమిటి సంగతొదినా?" అనుమానంగా అడిగింది సుగుణ.

"ఏమీ లేదు. ఇవి వాడిన చీరలు."

సుగుణకు కళ్ళు తిరగబోతున్న ట్లన్పించబోతు న్నట్లు అన్పించ సాగింది.

"పెద్ద పెద్ద జీతం గీతం దొరికే ఉద్యోగుల భార్యలు చీరలు అయిదారు వాష్‌లు కాగానే ఇహ ఆ చీరలు కట్టరు. వాళ్ళ దగ్గర చవగ్గా ఇరవయికో, ముప్పైకో కొనుక్కుంటారు హాకర్స్ కొందరు. ఇండ్లకు తెచ్చుకుని అంచు కొద్దిగా కట్‌చేసి కుట్టేసి, ఎంబ్రాయిడరీ వర్క్ చేసి నలభైకో, ఏభైకో అమ్ముకుంటారు. ఇప్పుడు నీ కమ్మిన లాంటి వాళ్ళు వాళ్ళ దగ్గర అలా ఏభైకో, అరవైకో, పెద్ద మొత్తంలో అయితే ఇంకా చవకగానే కొనుక్కుని ఇట్లా మనలాంటి మధ్యతరగతి వాళ్ళకి ఎనభైకో, తొంభైకో అమ్ముకుంటుంటారు."

తల పట్టుకుని నల్బగా నిట్టూర్చింది సుగుణ.

"జాగ్రత్తగా చూడు, నీకే తెలుస్తుంది. ఈ చీర కనీసం ఆరేడు వాష్‌లైనా అయి ఉంటుంది."

కాసేపు నోటు తెర్చిని ఆలోచించేక "వదినా, నువ్వు చెప్పడం మంచికే అయింది. అయింది గానీ, ఈ సంగతి మీ అన్నయ్యకు మాత్రం చెప్పకేం—నా మీద ఒట్టు" అన్నది సుగుణ.

చేతిలో చెయ్యి వేస్తూ నవ్వింది శ్రీలక్ష్మి.

తనూ నవ్వింది సుగుణా పరబ్రహ్మం, తెల్లటి ఆమె రంగు లేలేత తెలుపులోకి రాగా.

దూరం నుండి "ఏమి టింత ఆలస్యం!" అంటూన్న పరబ్రహ్మం ముఖాన ఆశ్చర్యం కొంచెం ముదురు రంగులోకి వచ్చింది. "కమాన్—పూనం—దిల్లం!" అంటున్నాడు.

ఆ మాట 'కారం—అల్లం' అన్నట్లు విన్పించింది సుగుణా పరబ్రహ్మంకి. ●

## రెండు భాషలు కలిస్తే...

ఉర్దూ బాగా వచ్చిన బ్రాహ్మణుడు ఒకడు వరసగా పదిహేను రోజులు సంధ్యావందనం చెయ్యడానికి వీలు చిక్కక చివరకు, వీలు కలగగానే పదిహేను రోజుల సంధ్యావందనం ఒకేసారి చెయ్య వలసి వచ్చింది. అయితే సంకల్పంలో ఆ సంగతి సంస్కృతంలో ఎలాగ అనవలెనో తెలియక "పంద్రా యావ్‌కా సంధ్యావందన్ ఏక్‌దమ్ కరిష్యే" అని అన్నాడట.

## పోర్టు ఫోలియోలు

**గౌరవనీయులు** బృందావన ముఖ్యమంత్రి
పదేపదే పోర్టు ఫోలియోలు మార్చడు.

గౌరవనీయ సత్యభామకు—
సల్లాపాలు, క్రీడలు, ప్రణయ కలహాలు.
గౌరవనీయ రుక్మిణికి—
పూజా పునస్కారాలు, దేవాలయాలు, తులసీవనాలు.
గౌరవనీయ రాధకు
ప్రణయ తన్మయత్వము, యమునా
సైకతాలు, నెమళ్ళ పెంపకం, తమాల నికుంజాలు
అప్పగించి పై పెత్తనము సాగిస్తుంటాడు.
మహిళాభ్యుదయము, సాంస్కృతిక
వ్యవహారాలు, పశుపోషణ
తానే స్వయంగా నిర్వహిస్తాడు.

-బెజవాడ గోపాలరెడ్డి